నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
మంగళవారం | 23 జులై 2024 | పేజీలు 10

# రోజమ్మా... నీ ఆచూకి ఎక్కడమ్మా..!



**కేసులకు భయపడి ఫైర్ బ్రాండ్ రోజా పరార్...**

**ఒకసారి కనిపించాలని కోరుకుంటున్న టీడీపీ వర్గాలు**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**

మాటలను తూటాలుగా పేల్చుతూ ప్రతిపక్ష పార్టీపై విరుచుకుపడే రాష్ట్రక్రీడ శాఖ మాజీ మంత్రి ఆర్‌కే రోజా ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుండి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో సైతం ఎక్కడ బయటకు కనిపించడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఇటు తెలుగుదేశం పార్టీని అటు జనసేన పార్టీని మాటలతూటాలతో చెడుగుడు ఆడుకున్న ఈ రోజమ్మ గత 45 రోజులుగా నగరి నియోజకవర్గంలో కాకుండా రాష్ట్రంలో ఎక్కడ కూడా కనిపించకపోవడంతో రోజమ్మ కోసం వైసిపి పార్టీ కార్యకర్తలు వెతుకుతున్నట్లు తెలుస్తోంది. శాసనసభ్యురాలుగా ఓడిపోయిన తనకు అండగా ఉన్న కార్యకర్తలకు, నాయకులకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన మాజీ మంత్రి రోజా అధికారంలో ఉన్నప్పుడు చేసిన అవినీతి అక్రమాలకు ఎక్కడ అధికార ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందోనన్న భయంతో ముసుగుకప్పుకుని మరీ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. వైసీపీ పార్టీకి చెందిన ఈ మాజీ మంత్రి రోజా విషయాన్ని పరిశీలిస్తే నగరి నియోజకవర్గం నుండి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శిష్యురాలిగా రెండు పర్యాయాలు శాసనసభ్యురాలుగా గెలుపొందారు. 2014లో గెలిచిన ఆ పార్టీకి అధికారం దక్కకపోవడంతో పార్టీలోనే ఉంటూ ప్రతిపక్ష పార్టీపై తరచూ విరుచుకుపడేవారు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది అదే నియోజకవర్గానికి వైసీపీ శాసనసభ్యులుగా పనిచేశారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తొలి దశ మంత్రివర్గంలో నగరి నియోజకవర్గం నుండి

మిగతా 2లో

## అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 146 అర్జీలు**



వివరాలు 2లో

## ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని నూతన భవనం పబ్లిక్ గ్రీవెన్స్‌రెడ్రెస్సల్ సిస్టంలో నిర్వహించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్‌కలెక్టర్, పి.శ్రీనివాసులు, డిఆర్‌ఓ బి.పుల్లయ్య, డ్వామా పీడీ రాజశేఖర్‌లతో జిల్లాలోని నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ అర్జీదారుల సమస్య గురించి క్షుణ్ణంగా తెలుసుకొని సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో స్వయంగా తానే ఫోన్‌లో మాట్లాడడంతో పాటు అర్జీదారుని ద్వారా మాట్లాడించి చర్యలు తీసుకొనేలా చేస్తూ జిల్లా యంత్రాంగంను పూర్తిగా ఈ పనిలో నిమగ్నం చూస్తూ అధికారులకు తగు దిశా నిర్దేశం చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంనకు జిల్లాస్థాయిలోనే కాక, నియోజక వర్గ,మండల స్థాయిలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో విధిగా నిర్వహించడం జరుగుతుందని, సంబంధిత అధికారులు హాజరు కావడం ద్వారా సమస్యల పరిష్కారం సులువు అవుతుందని తెలిపారు. ప్రభుత్వ అధికారులు జవాబుదారీగా వ్యవహరించాలని, ఈ కార్యక్రమంలో అందిన అర్జీలను అర్థవంతంగా సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లా స్థాయి వరకు అర్జీల పరిష్కారం కొరకు వచ్చే అర్జీ దారుల సమస్యలను సావధానంగా వింటున్న జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఓ, డ్వామా పీడీలు సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి సత్వరమే స్పందించేలా ఆదే శాలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరుడి పుష్పయాగం



వివరాలు 8లో




## జగన్ రెడ్డివి కపట నాటకాలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి చీకటి పాలనను అందించి, అధికారం కోల్పోగానే నీతి కబుర్లు చెబుతున్న జగన్ రెడ్డివి కపట నాటకాలు అని శ్రీకాళహస్తి తెలుగు దేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆరోపించారు. గడచిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజా తీర్పుతో ఉనికి కోల్పోయిన జగన్ అసత్య ప్రచారాలు చేసి, కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని ప్రయత్నించడం అవివేక చర్య అని ఆరోపించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వైసిపికి చెందిన వారిని అంతమొందించడానికి రాజకీయ హత్యలు చేస్తున్నారని ఆరోపిస్తున్న జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే హతుల పేర్లను ప్రకటించాలని డిమాండ్ చేశారు. శవ రాజకీయాలతో పురుడు పోసుకున్న వైసిపికి నిత్యం దాడులు దౌర్జన్యాలతో పేట్రేగిపోవడం, మనుషుల రక్తం తోనే దాహం తీర్చుకోవడం మామూలు విషయమే అని, అలాగే తాము చేసిన అకృత్యాలను ఇతరులపై నెట్టడం కూడా జగన్ బృందానికి వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు చింతగింజల సునీల్, శివ, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, సులేమాన్, షేక్ జిలానీ పాల్గొన్నారు.



## విద్య ఒక్కటే ఆర్థిక అసమానతలను తొలగిస్తుంది

**కుప్పం, మేజర్‌న్యూస్:** విద్య ఒక్కటే ఆర్థిక అసమానతలను తొలగిస్తుందని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయాలతో చదువుల్లో ముందుకు సాగాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు మోడల్ కాలనీలోని పాఠశాల విద్యార్థులకు సోమవారం చంద్రన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను మరింతగా బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారని ప్రధానంగా కుప్పం నియోజకవర్గం విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు జాకీర్, వేలు, మని, యూనిట్ ఇంచార్జీ నబీ, వార్డ్ పార్టీ అధ్యక్షులు అల్లాబగష్, భూత్ ఇంచార్జ్ గని ఉల్లా, ఏళ్లప్ప, సోమశేఖర్, యూత్ జనరల్ సెక్రటరీ సతీష్ కుమార్, నాగభూషణం, సాయికుమార్, సమీర్, ఫైరోస్ తదితరులు పాల్గొన్నారు.



## చెత్త సంపద కేంద్రాలలో ముళ్ళచెట్లు తొలగింపు

### నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** బాలాయపల్లి మండలంకి సంబంధించి తేది.21.07.2024న సూర్య దిన పత్రిక నందు “నిరుపయోగంగా చెత్త సంపద కేంద్రాలు – ముళ్ళ చెట్లతో నిండిన చెత్త సంపద కేంద్రాలు– మందుబాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు చెత్త సంపద కేంద్రాలే అడ్డా...” అని ప్రచురించబడిన వార్తపై విస్తరణాధికారి మండల ప్రజాపరిషత్, బాలాయపల్లి. వివరణ సమర్పించుట. సూర్య దినపత్రికలో ప్రచురించిన విషయమై, బాలాయపల్లి మండలంలో 24గ్రామ పంచాయ తీలకు గాను ప్రస్తుతము 20 గ్రామ పంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు కలవు. అందు ప్రస్తుతము గ్రామ పంచాయతీలలో పనిచేయు క్లాప్ మిత్ర, క్లాప్ మిత్ర ఎట్‌షెడ్‌లచే గ్రామాలలోని చెత్తా చేదారములను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించడం జరుగుచున్నది. ప్రస్తుతం పైవార్త విషయమై యుద్ధప్రాతిపధికన ఈ రోజు బాలాయపల్లి మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో గల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో ఉన్నటువంటి కంప చెట్లను తొలంగించారు. అదే విధంగా ఎటువంటి అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు పంచాయతి కార్యదర్శులకు తగు ఆదేశాలు జారీ చేశారు.





## రోజమ్మా.. నీ ఆచూకీ ఎక్కడమ్మా..!

(మొదటిపేజీ తరువాయి)

మంత్రిగా పదవి ఆశించిన రోజాకు అవకాశం ఇవ్వకపోగా సుమారు రెండు సంవత్సరాల తర్వాత రెండో పర్యాయం మంత్రివర్గ మార్పులో ఆమెకు క్రీడా, పర్యటక శాఖ శాఖ మంత్రిగా అవకాశం ఇవ్వడంతో ఇక ఆమె నోటికి అడ్డు అదుపు లేకుండా ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పై అలాగే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై మాటల యుద్ధంతో విరుచుకుపడ్డారు ఏ మాత్రం గౌరవం మర్యాద లేకుండా తనకు రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబు నాయుడు పైనే అనేక పర్యాయాలు అసభ్య పద జలాలతో సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడారు. అంతేకాకుండా సొంత పార్టీ కి చెందిన ప్రముఖ నాయకులు కూడా అలాంటి నీచమైన ఆరోపణలు చేయవద్దని హితవు పలికిన వారిని కూడా లెక్కచేయకుండా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లపై దుమ్మెత్తి పోశారు. 2024 ఎన్నికల్లో సైతం తామే 175 సీట్లలో గెలుస్తామన్న ధీమాతో మరింత రెచ్చిపోయి కూడా తన ఇష్టానుసారం తనకు కేటాయించిన శాఖలో ఆమె అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడినట్లు కూడా ఆరోపణలు ఎదుర్కొన్నారు. సుమారు వందల కోట్లలో అవినీతికి పాల్పడినట్లు వైసీపీకి చెందిన నాయకులే బహిరంగంగా అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డికి ఫిర్యాదులు కూడా చేశారు. అయినా కూడా ఆమెలో ఎలాంటి మార్పులు లేకపోవడం, అంతేకాకుండా తమ పార్టీకి చెందిన వారిని అణగదొక్కేందుకు చూడడంతో ఆ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు 2024ఎన్నికల్లో రోజాకు వ్యతిరేకంగా పని చేయడం జరిగింది. దీంతో ఆమె 2024 లో ఘోరంగా ఓటమి పాలైంది. అంతేకాకుండా వై నాట్ 175 అన్న రోజా మాజీ ముఖ్యమంత్రి జగన్‌లకు రాష్ట్ర ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా కేవలం 11 సీట్లకే పరిమితం చేసి అత్యంత దారుణంగా ఓడించడం జరిగిపోయింది. దీంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బంగాపడ్డారో లేదో గాని మంత్రిగా పనిచేసిన రోజమ్మ మాత్రం గడగడలాడిపోయింది అధికారంలో ఉన్నప్పుడు చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతిపక్ష పార్టీలపై విరుచుకుపడడమే కాకుండా అందించిన అవకాశం ద్వారా మంత్రిగా ప్రజా సొమ్మును అప్పనంగా స్వాహా చేశానన్న లో లోపల భయంతో ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే అడ్రస్ లేకుండా పోయింది. ఈమె మంత్రిగా ఆడుదాం ఆంధ్ర పేరుతో సుమారు 100 కోట్లకు పైగా అవినీతికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు బలంగా అప్పట్లోనే వారి అధికారంలోనే వినిపించిన ఏమాత్రం పట్టించుకోని మంత్రి రోజా అధిష్టానం తనపై ఎక్కడ చర్యలు తీసుకుంటుందో అన్న భయంతో జగనన్న జగనన్న అంటూ అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనుక తిరిగి వారి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డిని మభ్య పెట్టేందుకు సాక్షాత్తు రాష్ట్ర ప్రజలకు చెందిన సుమారు 500 కోట్ల రూపాయలతో ఋషికొండపై వారి కోసం విలాసవంతమైన భవనాన్ని కూడా నిర్మించారని బలమైన ఆరోపణలు రావడం దీనిపై ప్రస్తుత అధికార ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించడంతో రోజా జిల్లాలో గాని రాష్ట్రంలో గాని ఎక్కడ వికసంచక మాడుపోయింది అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సైతం ఆమె కలవడం లేదంటే ఆమెకు అధికారపక్షం అంటే ఎంత భయమో అర్థమవుతోందని ఆమె నియోజకవర్గానికి చెందిన వైసిపి కార్యకర్తలు నాయకులు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. రోజా రాష్ట్రంలో కనిపించకపోయి దొంగ తనంగా తిరుగుతున్న అధికార పార్టీ మాత్రం ప్రజాధనాన్ని అప్పనంగా దోచుకుతున్న ఎవరని వదిలిపెట్టే ప్రసక్తే లేదని దోచుకొను తిన్నవారు ఎంత పెద్ద వారైనా ఎంత పెద్ద హోదాలో ఉన్న వారిపై ప్రజా సంక్షేమం కోసం కఠినమైన చర్యలు తీసుకోవడం మాత్రం తప్పదని తెలుస్తోంది. దీంతో గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన ప్రజా ప్రతినిధుల నుండి శాసనసభ్యులు, మంత్రులు ముఖ్యమంత్రి వరకువరకు చంద్రబాబు నాయుడు పేరు అంటేనే బిక్కుబిక్కుమంటున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రజలను తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలను, నాయకులను చిత్రహింసలకు గురిచేసిన అప్పటి ప్రభుత్వ అధికారులను సైతం గుర్తించుకుని వారిపై కూడా చర్యలు తీసుకునేందుకు మంత్రి నారా లోకేష్ కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది ఏది ఏమైనా అధికార ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీకి కూడా పనికిరాని గత ప్రభుత్వ పాలకులపై ఏ విధమైన చర్యలు తీసుకుంటుందో అందులో ప్రధానంగా తూటాలరాణి మాజీ మంత్రి రోజాపై వస్తున్న అవినీతి పనులపై ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.

## అర్జీలను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అర్జీలను నిర్దేశించిన సమయంలో అర్ధవంతంగా పరిష్కారం చూపాలని, అలసత్వం సహించేది లేదని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ పెంచల్ కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు మురళీ, దేవేంద్ర రెడ్డితో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టంను జిల్లా స్థాయిలో కలెక్టరేట్లో నిర్వహిస్తున్నామని, డివిజనల్, మండల స్థాయిలో ఆయా మండల, డివిజనల్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్ సిస్టంకు సంబంధించి ప్రభుత్వం నుంచి నిర్దిష్టమైన ఆదేశాలు ఉన్నాయని, గ్రీవెన్స్‌కు వచ్చే అర్జీదారులు సుల భంగా అర్జీలు రాయడానికి సదుపాయం కల్పించామన్నారు. వారి సమస్యను క్లుప్తంగా పొందుపరచే విధంగా వారికి సూచనలు ఇవ్వడం జరుగుతోందని, ప్రతి ఒక అర్జీదారునికి ఒక టోకెన్ జనరేట్ చేసి టోకెన్ ఆధారంగా ఎవరు ముందు వస్తే వారి అర్జీని స్వీకరించడం జరుగుతుందన్నారు. టోకెన్ పొందిన వారిని వెయిటింగ్ ఏరియాలో సముచితంగా కూర్చోబెట్టి వారికి కేటాయించిన టోకెన్ బట్టి ఒక క్రమ పద్ధతిలో వారి దగ్గర నుంచి అర్జీలను ఎండార్స్మెంట్ మేరకు సంబంధిత అధికారులు అక్కడికక్కడే ప్రత్యక్షంగా పరిశీలించి తదుపరి చర్యలు జరుగుతాయని తెలిపారు. ప్రతి అర్జీదారుని వారి సంబంధిత అధికారి ఎదురుగా కూర్చోబెట్టి అర్జీని చదివి పరిష్కరించే విధంగా వెసులు బాటు కల్పించామన్నారు. అర్జీదారుని సమస్యను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలంలో సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు తాసిల్దార్లకు, ఎంపీడీవోలకు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు కలెక్టరేట్ నుండే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేస్తామన్నారు. అర్జీలను 24 గంట లలోగా వారి వారి లాగిన్‌లలో అర్జీలను సంబందిత అధికారులు ఓపెన్ చేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్ని అర్జీలు నిర్దేశించిన సమయంలోగా పరిష్కారం అవ్వలేదో అనేది కూడా ప్రతివారం సమీక్ష చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు నుండి మనకు వచ్చిన అర్జీలు పరిశీలిస్తే 625 అర్జీలు వచ్చాయని అందులో 285 అర్జీలు పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. మిగిలినవి 295అర్జీలు పలు దశల్లో ఉన్నాయని తెలిపారు. ఇందులో ఎక్కువగా రెవెన్యూ, మునిసిపల్, లా అండ్ ఆర్డర్, పంచాయతి రాజ్‌కు సంబంధించి అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. 45 అర్జీలు రీ ఓపెన్ (సంతృప్తి చెందని అర్జీదారుల అర్జీలు) చేసారని, ఈ 45 లో 30 వాటికి పరిష్కారం చూపామని ఇంకా 15 ఎంక్వైరీలో ఉన్నాయని తెలిపారు. అర్జీలకు పరిష్కారం చూపించినా పరిష్కారం సంతృప్తి చెందని వారు తిరిగి మరలా వారి అర్జీని రీ ఓపెన్ చేయొచ్చని, తిరిగి అటువంటి వాటికి అర్జీదారుడు మరలా సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపుతామన్నారు. అన్ని విధాలుగా అర్జీలను స్వీకరించడం, వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధమై ఉందన్నారు.



**శాఖల వారీగా అర్జీల...** రెవెన్యూ శాఖ-112, ఎంపిడిఓ-1, డి.పి.ఓ-4, పోలీస్ శాఖ-3, హౌసింగ్-1, డి.ఆర్.డి.ఏ పి.డి-1, డి.ఎంహెచ్ఓ-3, మున్సిపల్ కార్పొరేషన్ -8, విద్యాశాఖ-1, సేర్ప్-2, జిల్లా పౌర సరఫరాల శాఖ -3, అటవీ శాఖ -1, దేవదయ శాఖ -1, రోడ్లు, భవనాలు శాఖ-1, భూగర్భ గనుల శాఖ-1, రవాణా శాఖ-1, డి.సి.హెచ్.ఎస్-1, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్-1 వెరసి మొత్తం 146 వినతులు అందయని, అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని వివిధ శాఖలకు సంబందించిన అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## బలిజపల్లి గ్రామంలో జనసేన సభ్యత్వ నమోదు

**బంగారు పాల్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని.మొగిలి వారి పల్లి పంచాయతీ బలిజ పల్లి గ్రామం లో సోమవారం జన సైనికులు జి ఆన్ చిట్టి బాబు, మహేష్ బాబు, గాంధీలా ఆధ్వర్యంలో జోరుగా జనసేనసభ్యత్వ నమోదుకార్యక్రమం చేపట్టారు. సుమారు వంద మంది జనసేన సభ్యత్వం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.





## లైన్స్‌క్లబ్ అధ్యక్షులకు సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** లైన్స్‌క్లబ్ అధ్యక్షులుగా కె.ఆర్ జయశంకర్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఆయనకు రాజకీయాలకు అతీతంగా పూలహారాలు, శాలవాలు కప్పి సన్మానించారు. అదేవిధంగా బలిజ అభ్యుదయ సేవాసంఘం(బాస్) ఆధ్వర్యంలో పలు వురు సన్మానించారు. అధ్యక్షులు కేఆర్ జయశంకర్ మాట్లాడుతూ పేద ప్రజలకోసం నిరంతరం శ్రమిస్తానని ఆయన తెలిపారు. త్వరలోనే ఐ క్యాంప్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

## ధర్మరాజుల ఆలయంలో వసంతోత్సవం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయం లో సోమవారం ఉదయం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ద్రౌపతి ధర్మరాజు అర్జునుడు ప్రత్యేక అలంకరించి పురవీధుల్లో ఊరేగారు స్వామివారు ఆలయం చేరుకున్న వెంటనే ఊంజల్ సేవ కార్యక్రమాన్ని హేమాద్రి నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్య కమిటీ అధ్యక్షులు సోమనాథ్, కార్యదర్శి హరి కుమార్,, కమిటీ సభ్యులు కృష్ణయ్య, శివ ప్రకాష్, బాబు రెడ్డి పాల్గొన్నారు.

## సీఆర్ రాజన్‌ను విమర్శించే అర్హత చెవిరెడ్డికి లేదు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మా నాయకుడు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ సి.ఆర్ రాజన్ గూర్చి విమర్శించి మాట్లాడే అర్హత మాజీఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి లేదని చిత్తూరు జిల్లా వన్యకుల సంఘం నాయకులు ఖండించారు. సోమవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వన్యకుల క్షత్రియ సంఘం నాయకులు ఉదయ్ కుమార్, విజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు సిఆర్.రాజన్ బీసీ వెనుకబడిన కులాల నాయకుడుగా పొందుతున్న అద్భుతమైన ప్రజాదారణను చూసి ఓర్వలేక, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచితమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజాస్వామ్యంలో హుందాగా వ్యవహరించాలని దిగజారుడు రాజకీయాలు చేయడం ద్వారానే చంద్రగిరి నియోజకవర్గం ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికలలో ఓటమి రుచి చూపించారన్నారు. ఈ సమావేశంలో వన్యకుల క్షత్రియ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బొజ్జల గెలుపుతో వెంకన్న సన్నిధికి పాదయాత్ర

### తెలుగుదేశం నేత కాసరం రమేష్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో తీసుకుపోవడంలో రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న తరుణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుపై కక్ష కట్టి స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో అవినీతి జరిగిందని గత ఏడాది 2023, సెప్టెంబర్ 9వ తారీకున, కక్ష కట్టి అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు చంద్రబాబుని పంపించడం అందరికీ విధితమే ఆ సందర్భంలో శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద శాంతియుత వాతావరణంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి నేను నిరసన తెలియజేయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా నిరసనల నేపథ్యంలో అప్పటి అధికార పార్టీ బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రోద్బలంతో నన్ను ఎ2. నాతో పాటు 8 మందిపై ఉద్దేశపూర్వకంగా మాగొంతుకను అణచివేత దిశగా అప్పటి 2వ పట్టణ పోలీసుల పై దాడి చేసామంటూ అనేక సెక్షన్లు క్రింద 8 మంది తప్పుడు కేసులు పెట్టి రాత్రికి రాత్రే మమ్మల్ని అరెస్టు చేసి శ్రీకాళహస్తి సబ్ జైల్‌కు తరలించడం జరిగింది. 13 రోజుల తర్వాత అత్యున్నత న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడం జరిగింది, ఇందులో భాగంగా ఆ దినం అక్రమ కేసులు బనాయించిన నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం గద్దె దిగాలని, బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శాసన సభ్యులుగా ఎన్నికవ్వాలని ఆరోజు కలియుగ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటూ మొక్కు కోవడం జరిగింది. అందులో భాగంగా సుమారు 1సం కాలం తర్వాత వైసీపీ ప్రభుత్వానికి చరిత్రలో మర్చిపోలేని విధంగా ప్రజలు తీర్పు ఇవ్వడం అందులో భాగంగా రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం బొజ్జల సుధీర్‌రెడ్డి శాసన సభ్యులుగా అత్యధిక మేజారిటీతో గెలవడం జరిగిందని, కావున పాదయాత్రగా కుటుంబ సభ్యులతో కలసి కలియుగ వెంకటేశ్వర స్వామి వద్దకు వెళ్లి తలనీలాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నామన్నారు.



# నైతిక విలువలతో లక్ష్యాలు సాధించడం సులభతరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చదువుతోపాటు నైతిక విలువలను అలవర్చుకొని నైపుణ్యాన్ని పెంపొందించు కుంటే జీవితంలో లక్ష్యాలు సాధించడం సులభతరం అవుతుందని అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం వైష్ణవాంఘ్రీ సేవక్ దాస్ తెలిపారు. సోమవారం శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో నైతిక విలువలు జీవిత లక్ష్యాల నిర్దేశ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంఘం వైష్ణవాంఘ్రీ సేవక్ దాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పోతన భాగవతంలోని స్కందాలను విశదీకరించారు. యువత చదువుతోపాటు ఆధ్యాత్మికతని పెంపొందించుకొని మనసుని



చంచలత్వం లేకుండా మన ఆధీనంలో ఉంచుకోవాలన్నారు. మన భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు తెలియజేస్తూ ప్రతి అమ్మాయిలో ఏడు శక్తులు ఉంటాయని, అవి కీర్తి, సౌందర్యం, వాక్కు, స్మృతి, ధృతి, మేధ, క్షమ వంటి విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. జీవితంలో లక్ష్య నిర్ధారణ కలిగి ఉండి, ధైర్య, స్థైర్య సాహసాలు కలిగి మనల్ని మనం ఏ విధంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చో ధ్రువుడి వంటి చక్కటి ఉదాహరణలతో వివరించారు. ప్రిన్సిపల్ భువనేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత నాగరిక సమాజంలో యువత ఇతిహాసాలు, భాగవతంలో ఉన్న పాత్రలను అభ్యసించి తద్వారా ఎలాంటి విలువలు పెంపొందించుకోవాలో తెలియజేశారు. అనంతరం విద్యార్థులు హరే రామ హరే కృష్ణ నామ జపాన్ని పఠించారు. అతిథులను చిరు సత్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిత్యముక్తదాసు, లీల పారాయణ దాసు, రాఘవ రామదాసు, భవానిప్రసాద్, విద్యార్థి సమాఖ్య సభ్యులు డా.జయమ్మ, హాస్టల్ వార్డెన్ డా.స్నేహలత అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం ఆక్సిజన్ పెంచుదాం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలం పెన్నగడ్డం పంచాయతీలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ ఇన్చార్జి బి.నిరంజన్‌బాబు నాయుడు సూచనలు మేరకు సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ఫౌండర్ కేశవులు, జిల్లా ఎస్సీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్ జి.ఏకాంబరం, పెన్నగడ్డం పంచాయతీ సర్పంచ్ దగ్గోల ప్రవంతి ,వైస్ ప్రెసిడెంట్ జి.నరేష్ పెన్నగడ్డం పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.గీత ఆధ్వర్యం లో గుడిమల్లం రోడ్డు అంబేద్కర్ విగ్రహం నుండి పెన్నగడ్డం హరిజనవాడ వరకు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగినది.ఉపాధి హామీ కూలీల ద్వారా మొక్కలు నాటుదాం ఆక్సిజన్‌ను పెంచుదాం అనే కార్యక్రమంను పర్యావరణ పెంపు కోసం ఒక గొప్ప ఆలోచనతో ఈ వర్ష కాలంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని యూనిట్ ఇంచార్జ్ నిరంజన్ బాబు నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొక్కలు అందజేసిన సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ఫౌండర్ కేశవులుకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్ర. తెలుగు దేశం నాయకులు మనోహర్ నాయుడు, చందు, సిసింద్రీ జనసేన నాయకులు భాను చంద్ర. పెన్నగడ్డం దెవలపర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## జగన్ తీరు అప్రజాస్వామికం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జగన్ అసెంబ్లీ సమావేశాలకు ముందు పోలీసులపై చేసిన విమర్శలు ఆ ప్రజాస్వామికమని రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి ముని చంద్రారెడ్డి సోమవారం అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి పోలీసులను ఉపయోగించుకుని చివరకు పోలీసులను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించిన విధంగా జగన్మోహన్ రెడ్డి నీతులు చెబుతున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేవలం 11సీట్లకే పరిమితం చేసిన జగన్ను ప్రజలు మరిచిపోతున్నారని వారు విమర్శించారు. ప్రతిపక్ష హోదాను సైతం ప్రజలు తిరస్కరించారని దుయ్యపట్టారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోటుగారి గంగయ్య, చంగల్రాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్.వి.వైద్య కళాశాలలో 2024-25కి సంబంధించి రెండు సంవత్సరాలు కాలవ్యవధితో పారామెడికల్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్న ఎస్వీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ బైపీసీలో ఉత్తీర్ణులైన, ఎం.పీ.సీలో కూడా ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ డిప్లొమా కోర్సు లకు అర్హులుఅన్నారు. ఎస్వి వైద్యకళాశాలలో 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన ఉమ్మడి చిత్తూరు జిల్లా, నెల్లూరు జిల్లాలోని విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ డిప్లమా కోర్సులు ఆంధ్రప్రదేశ్ స్టేట్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ విజయవాడ, వారి ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు నిరసిస్తున్నామని తెలిపారు. కోర్సుల దరఖాస్తుల కొరకు వెబ్సైట్లో దరఖాస్తులు డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు అన్ని వచ్చిన తరువాత వైద్య కళాశాల దరఖాస్తులను పరిశీలించి తుదిజాబితాను విడుదల చేస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు ఈ క్రింది 9440879943 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఎస్వి వైద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అలైడ్ హెల్త్ సైన్సెస్), డాక్టర్. ఎన్.మాధవి లత, అలైడ్ అండ్ సైన్స్ జూనియర్ అసిస్టెంట్, నీలా రెడ్డి, ఎస్వి వైద్య కళాశాల పిఆర్‌ఓ వీరకిరణ్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

**తిరుపతి నగరపాలకసంస్థ, మేజర్‌న్యూస్:** సమస్యలపై వచ్చిన అన్ని పిర్యాధులను పరిశీలించి పరిష్కరిస్తామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అన్నారు. తిరుపతి నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం మీ కోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రజల నుండి పిర్యాధులను, వినతులను స్వీకరించారు. ముఖ్యమైన పిర్యాధుల్లో శివజ్యోతి నగర్లో తెలుగుగంగ నీరు సరిగా రావడం లేదని, వరదరాజ నగర్లో బోర్ మరమ్మత్తులు చేయాలని, అక్కారంపల్లెలోని తమ ఇంటి ప్రక్కన గేదెలు మేపడం వలన అపరిశుభ్రత, దోమలు సమస్య వుందని, నెహ్రూ వీధిలో నిర్వహిస్తున్న కెమికల్స్ షాపు వలన అగ్ని ప్రమాదాలు జరిగే అవకాసం వుండడం వలన ఆ షాపును తొలగించాలని, గోకులం అపార్ట్మెంట్ ప్రక్కన గల రిజిస్ట్రేషన్ కాలనీలో ప్రధాన రోడ్డుపైన, పార్క్ లో చెత్త వేస్తున్నారని, అక్కడ లైట్లు, సిసి రోడ్లు వేయించాలని, అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజి సమస్యలు పరిష్కరించాలనే పిర్యాధులపై అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి స్పందిస్తూ తగుచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, సెక్రటరీ రాధిక, మేనేజర్ చిట్టిబాబు, డీఈలు, సూపరింటెండెంట్లు, ఆర్ఐలు పాల్గొన్నారు.



## ఇతర రాష్ట్రాల స్టీమ్ బోట్లు ఇకపై మా పరిధిలో వేటకు వస్తే సహించం

**- ఆంధ్ర, తమిళనాడు మత్స్యకారుల హెచ్చరిక**

**వాకాడు మేజర్‌న్యూస్ :** సాధారణ బోట్లుతో వేట చేసుకుని జీవనం సాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం మత్స్య కారుల నోట్లో మట్టికొట్టి ఉన్న మత్స్య సంపదనంతా దోసుకుపోతున్న పొరుగు రాష్ట్ర స్టీమ్ బోట్లును ఇకపై తమ పరిధిలో వేట చేస్తే సహించేదిలేదని ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు మత్స్యకారులు ఆవేధన వ్యక్తం చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్,తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు సంయుక్తంగా ప్రకటించారు. ఈ మేరకు వాకాడు మండలం తూపిలిపాళెం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తూపిలిపాళెం గ్రామ కాపు మహీంద్ర మాట్లాడుతూ ఆంధ్రా, తమిళనాడు మత్స్యకారులు సముద్రంపై తమ పరిధికి కట్టుబడి వేట చేసుకుని వచ్చిన మత్స్య సంపదతో జీవనం సాగిస్తున్నామన్నారు. అయితే కడలూరు, పాండిచ్చేరి ఇంకా మరికొన్ని పొరుగు రాష్ట్రాల స్టీమ్ బోట్లు నిబంధనలను ఉల్లం గించి పరిధిని దాటి తమ పరిధిలోకి చొరబడి ఉన్న మత్స్యసంపదను దోచుకుపోవడమే కాకుండా అట్టొచ్చిన తమ బోట్లుపై బండ రాళ్లతో దాడులు చేసి గాయపరుస్తున్నారన్నారు. ఈ తంత చాలా కాలంగా జరుగుతున్నప్పటికీ ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. దీంతో వాటిని అరికట్టేందుకు తమిళనాడు, ఆంధ్రా మత్స్యకారులు ఐక్యంగా ముందుకొచ్చి చర్చించడం జరిగిందన్నారు. ని బంధనలు ఉల్లంగించి వేట సాగించే స్టీమ్ బోట్లు ఇకపై ఆంధ్రా, తమిళనాడు సముద్ర తీరానికి వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న నిర్ణయాలపై రెండు రాష్ట్రాల మత్స్యకారులు చర్చించుకోవ డం జరిగిందన్నారు. ఇప్పటికే తమిళనాడు ప్రాంతంలో రెండు బోట్లును పట్టుకుని తమ అద పులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా, తమిళనాడు మత్స్యకార కాపులు , కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ పునర్నిర్మాణంలో...

# కేంద్ర ప్రభుత్వం భాగస్వామి కావాలి

**- ఆర్థిక సహాయంతో పాటు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఏపీకి వర్తింప చేయాలి**

**- లోక్ సభలో ఎన్డీఏ సర్కార్కు విజ్ఞప్తి చేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విన్నపాన్ని మన్నించాలనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు లోక్ సభలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఎన్డీఏ సర్కార్ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం నేతృత్వంలో ప్రారంభమైన తొలి విడత లోక్‌సభ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రధమంగా జరిగిన ప్రశ్నోత్రాల సమయంలో లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా ప్రశ్న నెంబర్ మూడుకు సంబంధించి, ప్రధమంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కి మాట్లాడే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తన వాణిని వినిపించారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని అన్ని రకాల ఆదుకోవాల్సిన బాధ్యత ఎన్డీఏ సర్కార్ పై ఉందని విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి ఇప్పటికే తమ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీని ఆదుకోవాలని కోరుతూ కేంద్రానికి విజ్ఞప్తి చేసి ఉన్నారని.. ఈ సందర్భంగా ప్రసాద రావు గుర్తు చేశారు. ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడంతోపాటు, ప్రజా సంక్షేమం కోరి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కూడా ఆంధ్రప్రదేశ్ కు వర్తింపజేయాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును, ఏపీ రాజధాని అమరావతిని నిర్లక్ష్యం చేసిందని చెప్పిన చిత్తూరు ఎంపీ ప్రసాద్ రావు, వీటిని పునః ర్నిర్మించడం కోసం బడ్జెట్లో నిధులను కేటాయించాలని విన్నవించారు. దీనికి సంబంధించి ఇప్పటికే ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్వేత పత్రాలను కూడా విడుదల చేశారని ప్రసాద్‌రావు గుర్తుజేశారు. గత వైకాపా సర్కార్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకుందని ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకొని నవ్యాంధ్ర నిర్మాణానికి సహకరించాలని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు విజ్ఞప్తి చేశారు. ప్రసాద్ రావు చేసిన విన్నపానికి సానుకూలంగా స్పందించిందిన కేంద్ర మంత్రి, గతంలో ఆంధ్రప్రదేశ్ కు కేంద్రం నుంచి అందించిన ఆర్థిక సహాయాన్ని లోక్‌సభలో వివరించారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎన్డీఏ సర్కార్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.



నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన...

## తీరు మారింది.. పేర్లు, చిత్రాలు తొలగాయి...




**బాలాయపల్లి మేజర్‌న్యూస్:** వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం పరిధిలోని కోటంబేడు సచివాలయం ముందు భాగంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , ఫోటోలతోపాటు వైయస్‌ఆర్ పేరును అధికారులు తొలగించారు . నేటి దినపత్రిక సూర్య పత్రికలో ప్రభుత్వం మారినా అధికారులు తీరు మారదా అన్న వార్త ప్రచురితమైంది . ఈ మేరకు స్పందించిన సంబంధిత అధికారులు కోటంబేడు సచివాలయం ముందు భాగంలో ఉన్న వైయస్సార్ పేరుతో పాటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫొటోలను తొలగించారు.

## అసెంబ్లీ తొలి సమావేశంలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో అత్యధిక స్థానాలలో గెలుపొందిన టిడిపి కూటమి ప్రభుత్వం తొలి అసెంబ్లీ సమావేశం అబ్దుల్‌నజీర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జగన్‌మోహన్ పాల్గొన్నారు.



తొలి అసెంబ్లీ సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

## దాసుకుప్పం బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించండి

**- సీఎం ముఖ్య కార్యదర్శికి, ఆర్‌అండ్‌బి ముఖ్య కార్యదర్శికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వినతి**

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గంలోని దాసుకుప్పం బైపాస్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సీఎం ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్నకి, రాష్ట్ర ఆర్ అండ్ బి ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండేకి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విన్నవించారు. సోమవారం అమరావతిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రద్యుమ్నని, రాష్ట్ర ఆర్‌అండ్‌బి కార్యాలయంలో కార్యదర్శి కాంతిలాల్ దండే ని ఎమ్మెల్యే కలుసుకొని ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా తమ సత్యవేడు నియోజకవర్గ ప్రజలు దాసుకుప్పం రోడ్డు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ రోడ్డుకు సంబంధించి ఇప్పటికే సర్వే పనులు పూర్తయినట్లు ఎమ్మెల్యే వారికి వివరించడంతో పాటు, రోడ్డు ఆవశ్యకతను క్షుణ్ణంగా తెలిపారు.తన విజ్ఞప్తికి ప్రద్యుమ్న, కాంతిలాల్ దండే సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.



## 7 ఎర్రచందనం దుంగలు స్వాధీనం: ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న 7 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని, రెండు ద్విచక్ర వాహనాలతోపాటు ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. టాస్క్ ఫోర్స్ ఎస్పీ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలతో, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచన మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్‌ఎస్‌ఐ కే.సురేష్ బాబుకు చెందిన టీమ్ ఆదివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని సానిపాయ రేంజ్ లోని రాయవరం నుంచి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీలు చేపట్టారు. సోమవారం తెల్లవారు జామున రెడ్డివారిపల్లి%-%మాచిరెడ్డిగారి పల్లి రోడ్డుకు తూర్పు వైపున ఉన్న మామిడి తోట వద్దకు చేరుకున్నారు. అక్కడ మూడు ద్విచక్ర వాహనాలుపై కొందరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిని చుట్టుముట్టగా, ఒక వ్యక్తి వాహనంపై పారిపోయాడు. మిగిలిన ముగ్గురుని పట్టుకుని విచారించి, సమీపంలో ఎర్రచందనం దుంగలు కల డంప్ ను కనుగొన్నారు. అక్కడ ఏడు ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో అన్నమయ్య జిల్లా జిల్లేళ్లమంద పంచాయితీకి చెందిన జీ.సురేష్ (34), జీ అశోక్ (28), మాచిరెడ్డిపల్లికి చెందిన పందిపాటి తిరుమలయ్య ఉన్నారు. అరెస్టు చేసిన స్మగ్లర్ల పై తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో సిఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో అటవీ శాఖకు చెందిన సిబ్బంది కూడా పాల్గొన్నారు.



## వైభవంగా మృత్యుంజయ స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మృత్యుంజయ స్వామికి అభిషేకం వైభవంగా నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర స్వామికి పలురకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం మృత్యుంజయ స్వామికి పాలు, పెరుగు పంచామృతం, చందనం, విభూది, పచ్చ కర్పూరలతో మృత్యుంజయ సామికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. అనంతరం పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో మృత్యుంజయ స్వామిని శోభమయంగా అలంకరించి దీప దూప నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణమంతా హర హర, మహాదేవ శంభో, శంకర ఓం నమశ్శివాయ. నామస్మరణతో తోమారుమోగింది.





## భూసేకరణలో రైతుల అభిప్రాయాలు తీసుకోవాలి : జేసీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏకార్లపల్లి వద్ద ఇదివరకే ఉన్న హిందాల్కో కంపెనీ వారికి అదనంగా అవసరమైన 16 ఎకరాల భూసేకరణ నిమిత్తం సోమవారం సాయంత్రం కుప్పం తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు రైతులతో సమావేశమై చర్చించారు. కుప్పంలో వున్న హిందాల్కో కంపెనీ వారికి అదనంగా అవసరమైన భూమి ని కేటాయించడంలో భాగంగా రైతుల అభిప్రాయాలను తీసుకొని మళ్లీ మరో మారు సమావేశం అవుదామని తెలిపారు. ఈ సమావేశంలో కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు తహసిల్దార్ హరికుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** స్విమ్స్ ఆధ్వర్యంలో శ్రీబాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ద్వారా జిల్లాలోని వివిధ పిహెచ్ సిల పరిధిలో నిర్వహిస్తున్న ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో స్విమ్స్ బయో ప్రత్యేకాధికారి డాక్టర్ ఎం.జయచంద్రారెడ్డి, అధికారులతో కలెక్టర్ క్యాన్సర్ స్క్రీనింగ్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ క్యాన్సర్‌ను వీలైనంత త్వరగా గుర్తిస్తే తగిన వైద్యం అందించి పూర్తిగా నివారించవచ్చున్నారు. పింక్ బస్ షెడ్యూల్ తేదీలను, వెన్యూ వివరాలపై సంబంధిత ఎంఎల్‌హెచ్‌పీలు ప్రజల్లో అవగాహన కల్పించాలని, జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందని చెప్పారు. త్వరలోనే ఎంఎల్ హెచ్‌పీలకు ఒక శిక్షణ కార్యక్రమం త్వరలోనే నిర్వహిం చనున్నామని, నిర్ణీత నియమావళి ప్రకారం సర్వే నిర్వహించి మహిళ లను, పురుషలను పింక్ బస్సు క్యాంపుల వద్దకు వారు తీసుకురా వాలని తెలిపారు. పీహెచ్సిల పరిధిలో మెడికల్ ఆఫీసర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన వారిని చికిత్స కోసం స్విమ్స్ ఆంకాలజీ విభాగానికి తప్పకుండా వచ్చేలా సం బంధిత పిహెచ్సి డాక్టర్, ఎంఎల్‌హెచ్‌పీ చర్యలు తీసుకోవాలని సూ చించారు. బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలాజీ నూతన భవన నిర్మా ణ వివరాలను స్పెషల్ ఆఫీసర్ అంకాలజి వారిని కలెక్టర్ అడిగి తెలు సుకున్నారు. ఈ సమావేశంలో స్విమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగాది పతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.లలత్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి

### - మైనర్ వాహనం నడిపి పట్టుబడితే యజమానిపై కేసు నమోదు
### - పదిమందికి 10 వేలు చొప్పున జరిమానా
### - నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
### - జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** నగరంలో వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రమణ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి రోజు వెహికల్ చెకింగ్, మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక డ్రైవ్ లు చేపట్టారు నగరంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు భారీ జరిమానాతో పాటు జైలుశిక్ష విధించారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి 19 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ తిరుపతి కోర్టు లో హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10000 చొప్పున 19 మందికి లక్ష, 90 వేలు జరిమానా విధించారు. అలాగే అధిక మొత్తంలో మద్యం సేవించిన ఆటో డ్రైవర్ కి మూడు రోజులు పాటు జైలు శిక్ష, మరొక ఆటో డ్రైవర్ కు రెండు రోజులు పాటు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు డ్రంకె డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులను కోర్టులో హాజరు పరుస్తున్నామని, ఒకవేళ ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ సార్లు మద్యం సేవించి వాహనం నడిపితే వారికి జైలు శిక్ష తప్పదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అలాగే జైలు శిక్ష పడిన వ్యక్తుల లైసెన్స్‌లు సస్పెండ్ చేయడానికి రవాణా శాఖ కార్యాలయానికి సిపారసు చేస్తామన్నారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిసీ తెలియని డ్రైవింగ్‌తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దానితో వారికి ఎదుటి వ్యక్తులకు ప్రమాదం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని, కావున మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ఒకవేళ మైనర్ కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేస్తామని, మైనర్ వ్యక్తులకు వాహనాన్ని ఇచ్చి మద్యం సేవించి వాహనాలు నడిపి జైలు శిక్షకు గురి కావద్దని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తున్న ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఎస్పీ అభినందించి, నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

## అక్రమ లేఔట్లపై ఉక్కుపాదం

### - పీకేఎం ఉడా వైస్ చైర్మన్ బాబర్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా లేఔట్లు వేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పీకేఎం వైస్ చైర్మన్ బాబర్ అన్నారు. సోమవారం ఆయన తన సిబ్బందితో పలు లేఔట్లను పరిశీలించారు. పెద్దపంజాణి మండలం కోగిలేరు గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా వేస్తున్న లేఔట్ ను కూడా ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. లే అవుట్ యాజమాన్యంకు కూడా పంచాయతీ స్థాయిలోనూ, పీకేఎం ఉడా నుండి లేఔట్ కు తప్పక అనుమతి తీసుకోవాలని సూచించామని, వారు త్వరలోనే ఉడా నుండి అనుమతి తీసుకుంటామని తెలిపారని చెప్పారు. ఈ సందర్భంగా పీకేఎం ఉడా వైస్ చైర్మన్ బాబర్ మాట్లాడుతూ అక్రమ లేఔట్లను ఎవరూ ఏర్పాటు చేయరాదని, అలా చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పీకేఎం ఉడా అనుమతి పొందే వరకు లేఔట్ లలో ఎవరు ఇళ్ల స్థలాలను కొనుగోలు చేయరాదని కొనుగోలుదారులను హెచ్చరించారు. లేఅవుట్ యాజమాన్యం అనుమతి తీసుకోకుండా ఇళ్ల స్థలాలకు సంబంధించి క్రయ, విక్రయాలు చేయరాదని అలా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయ సిబ్బంది, పికేఎం ఉడా సిబ్బంది పాల్గొన్నారు.





## సీఎంను కలిసిన బాబు నాయుడు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గంగాధర నెల్లూరు టిఎన్టియుసి అధ్యక్షుడు గాలిబాబు నాయుడు సోమవారం విజయవాడలో కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు బాబు నాయుడు తెలిపారు.

## శ్రీకాళహస్తి ఆడికృతిక బ్రహ్మోత్సవాలు గోడ పత్రికలు ఆవిష్కరణ

### - దేవస్థానం ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం విజ్ఞానగిరిపై వెలసి ఉన్న శ్రీ కుమారస్వామి ఆడికృత్తిక మహోత్సవాలు గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ మేధా గురు దక్షిణామూర్తి సన్నిధానం వద్ద గోడ పత్రికలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణాధికారి ఎన్‌విఎస్‌ఎన్ మూర్తి శ్రీ కుమారస్వామి ఆడికృత్తిక మహోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. సందర్భంగా ఈవో మాట్లాడుతూ శ్రీ వల్లి దేవసేన కుమార స్వామి ఆడికృతిక ఉత్సవాలను పోలీస్ సిబ్బంది. దేవస్థానం అన్ని శాఖల అధికారులు. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ అధికారులు ఉత్సవాలను ఒక ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్,టెంపుల్ సూపరిడెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్. అనుబంధ ఆలయాల ఇంచార్జ్ లక్ష్మయ్య. దేవస్థానం వేద పండితులు, అర్చకులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.





## పీజీ పరీక్ష కేంద్రాన్ని వీసీ ఆకస్మిక తనిఖీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని పీజీ ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సి విద్యార్థులకు రెండవ సెమిస్టర్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. సైన్స్ కళాశాలలోని ప్రిన్సిపల్ భవనంపై ఉన్న పరీక్ష కేంద్రాన్ని ఎస్వీయూ ఇంచార్జి విసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే ప్రకాశం భవనంలోని పరీక్ష కేంద్రాన్ని కూడా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా తరగతులు హాజరై, శ్రద్దగా పాఠాలు విని, సబ్జెక్టుపై పరిజ్ఞానాన్ని పెంచుకొని పరీక్షలు అర్ధవంతంగా, సమర్ధవంతంగా ప్రశాంత వాతావరణంలో రాయాలని సూచించారు. పరీక్షల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వకుండా చూడాలని ఇన్విజి లేటర్లను, పరీక్షకేంద్రం కోఆర్డినేటర్లను, ప్రిన్సిపాల్ లకు సూచించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీటి సౌకర్యం, పరీక్ష కేంద్రంలో సరైన వెలుతురు, ఉండేటట్లు చూసుకోవాలని కళాశాల అధ్యక్షులకు ఆదేశిం చారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన పరీక్ష కేంద్రంలోకి చరవాణి, ఎలక్ట్రానిక్ డివైసులను తీసుకువచ్చినా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వీసీ వెంట పరీక్షలు డీన్ ఆచార్య కిషోర్ ఉన్నారు.



## చిన్న వయస్సులో వివాహాలు వద్దు



**గూడూరు, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిడిపిఓ మెహబూబి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం చిల్లకూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య వివాహాలను అరికట్టేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ బాల్య వివాహాల కారణంగా వచ్చే అనర్థాలను వివరించారు. దీంతోపాటు తల్లిదండ్రులు చిన్న వయస్సు నుంచే చిన్నారులకు క్రమ శిక్షణ అలవర్చుకునేలా చూడాలని సిడిపిఓ తెలియ చేశారు. పిల్లల పట్ల కొందరు వ్యవహరిస్తున్న తీరు సభ్య సమాజం తలదింవచుకునే విధంగా ఉందన్నారు. ఇలాంటి సంఘటనల నుంచి పిల్లలను రక్షించుకునేందుకు కుటుంబ సభ్యులు తమ పిల్లలకు ఎదుటి వ్యక్తులు వ్యవహరించే (గుడ్ టచ్–బ్యాడ్ టచ్) తీరుపై అవగాహన కల్పించాలన్నారు. చెడుగా వ్యవహరిస్తే ఇంట్లో తల్లదండ్రులకు చెప్పే విధంగా వారికి ధైర్యం కల్పించాలన్నారు. నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమల నియంత్రణకు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ జ్యోతి కిరణ్, సూపర్‌వైజర్ రేణుకమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యకర్త పెంచలమ్మ, ఆశ కార్యకర్తలు ఆయాలు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పట్టలు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని కాసరం గ్రామపంచాయతీలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు కాసరం గ్రామంలో ఎస్సీ ఫార్మర్స్ కు సంబంధించి, ఎస్సీ కార్పొరేషన్ నుంచి వచ్చిన, టార్పల్ పట్టలను మండల పార్టీ అధ్యక్షులు, గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి, గాలి చలపతి నాయుడు, ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందించిన, కాసరంటిడిపి నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, చింతపట్ల, భాస్కర్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ యువత అధికార ప్రతినిధి, చెన్ను రాఘవులు యాదవ్, ఐ సి ఆర్ పి, ధనమ్మ, మరియు కాసరం యూనిట్ ఇంచార్జ్, తిరుపాలు, లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ కొండమల్లీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండమల్లీ శ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి పాలాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం పంచముఖ శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## రాయితీపై పశుగ్రాస విత్తనాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని పశువైద్య శాలలో రాయితీ పై పశుగ్రాస విత్తనాలను సోమవారం తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. మండలానికి మొక్కజొన్న 8500 కేజీలు.జొన్నలు 5200కేజీలువచ్చాయి.స్థానికంగా అన్ని రైతుసేవా కేంద్రాలలో, పశువైద్య కేంద్రాలలో అందుబాటు లో ఉంటాయి.రాయితీ పై మొక్కజొన్న కేజీ 17 రూపాయలు, జొన్నలు కేజీ 23 రూపాయలు గాధరనిర్ణయించడమైనది. ఈ అవకాశాన్ని రైతుమిత్రులు వినియోగించుకోవాలని గువ్వల రమేష్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో గిరిరాజు, పాడి రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ సభ్యత్వ నమోదు



**నాయుడుపేట మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయుడుపేట శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుడుకు చందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ అనే ప్రొఫెసర్ కేవలం నలుగురితో ప్రారంభించిన ఈ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఉద్యమం ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థుల సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మాత్రమే అన్నారు. అంతేకాకుండా విద్యార్థి పరిషత్ లో పనిచేసిన కార్యకర్తలు ఎంతో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో భారత్ మాతాకీ జై నినాదం పలికే విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే అదికూడా ఏబీవీపీ మాత్రమే అని తెలిపారు. వందేమాతరం అని నినదించే విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలోనే అతిపెద్ద విద్యార్థుల సంఘం ఏదైనా ఉంది అంటే అది ఖచ్చితంగా అఖిల భారత విద్యార్థి పరిషత్ మాత్రమే అన్నారు. ఏబీవీపీ కార్యకర్తలు వినయ్,అఖిల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి గెలుపుని చూసి ఓర్వలేక జగన్ శవ రాజకీయాలు

### రాష్ట్ర బీసీ నాయకులు కన్నావరం హరిబాబు



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 40 రోజులు అయిందని 40 రోజులకే నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రక్క రాష్ట్రాలతో పాటు అభివృద్ధితో పరుగులు పెట్టిస్తుంటే ఈ పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి చూసి ఓర్వలేక రాష్ట్రంలో అలజడి సృష్టించి అటు రాష్ట్రానికి ఎన్ డి ఏ కూటమికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చెడ్డపేరు తేవాలని ఒక పెద్ద దురుద్దేశంతో ప్రయత్నం చేస్తున్నారని గాండ్ల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు పత్రికా ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జగన్మోహన్ రెడ్డి మాటలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్టు ఉందని వైసిపి వాళ్ళ పార్టీకి సంబంధించిన వాళ్లే గంజాయి మత్తులో దాడులు చేసుకుంటూ అలజడి సృష్టించి తెలుగుదేశం పార్టీ పైన బురద జల్లడం ఇది ఎంతవరకు సబబు కాదన్నారు.గత వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధిలో ఎంతో నష్టపోయిందని. ఇప్పుడు ఈ రాష్ట్రం వచ్చే మూడేళ్లలో ఒక స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని ప్రపంచ దేశాలు కూడా ఆంధ్రప్రదేశ్ వైపు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని.రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు పోటీపడి పనిచేస్తున్నారన్నారు.ఈ యొక్క పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేక పార్లమెంట్ సమావేశాలను అసెంబ్లీలో నారా చంద్రబాబునాయుడు విడుదల చేసే శ్వేత పత్రంలో తన యొక్క కుట్ర కోణం బయటపడుతుందని తప్పించుకునే దానికోసం డైవర్ట్ పాలిటిక్స్ లో భాగంగా ఢిల్లీలో నేను ధర్నా చేస్తానని తెలపడం చూస్తే విడ్డూరంగా ఉందన్నారు అయ్యా జగన్ మోహన్ రెడ్డి ఇంకా నీ ఆటలు ఇక సాగవు ప్రజలు ఛీ కొట్టి ప్రతిపక్ష హోదా లేకుండా నిన్ను ఇంటికి పంపించారని ఒకసారి గుర్తుపెట్టుకో ఇక మా నాయకుడు చంద్రబాబు నాయుడు మీద అవాకులు చవాకులు పేలితే పులివెందులలో నువ్వు ఎమ్మెల్యేగా కూడా రాబోయే ఎన్నికలలో గెలవలేవని తెలిపారు.

# కుప్పం అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందిస్తాం



**కుప్పం, మేజర్ న్యూస్:** కడ పి.డి వికాస్ మర్మత్ సీ.ఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందిస్తామని కడ ప్రాజెక్టు ఆఫీసర్ వికాస్ మరమ్మత్ తెలిపారు. సోమవారం కుప్పం మండల కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 12 మంది పిడికి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం పిడి వికాస్ మరమ్మత్ అధికార యంత్రాంగంతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై తగు నివేదికలు అందించాలని ఆదేశించారు.ప్రధానంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రతి సోమవారం కుప్పంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజల నుండి వచ్చే అర్జీలను నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి సమర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మాకు పట్టాలిచ్చిన భూమిలో ప్రభుత్వ బోర్డుని తొలగించండి

**బుచ్చినాయుడు కండ్రిక మేజర్‌న్యూస్:** మండలంలోని కంచన పుత్తూరు గ్రామ పంచాయతీలు ఎస్టీ కాలనీ వాసులు కు సంబంధించిన కంచన పుత్తూరు గ్రామ రెవెన్యూ పరిధి లోని సర్వే నెంబర్ 461, 462, 463,464,లో గల భూమిని సుమారు 14 ఎకరాలు భూమిని



ఎస్టీలకు 10 కుటుంబాలకు 40 సంవత్సరాల క్రితమే పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆ పట్టాలను ఉంచుకొని మేము సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని ఎస్టీలు తెలిపారు అయినా ప్రస్తుతం అగ్రకులస్తులు ఆ భూమిపై కన్ను వేసి మా భూమిని లాక్కోవాలని ప్రయత్నంలో భాగంగా ప్రస్తుత ప్రజాప్రతితులను ఉపయోగించుకుని అధికారులను తప్పు దోవ పట్టించి పట్టాలు ఉన్నటువంటి మా భూములో మాకు తెలియజేయకుండా బోర్డు ను పెట్టించడం జరిగిందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత బోర్డును మాకు మా భూమి సాగు చేయుటకు సర్వహక్కులు కల్పించాలని లేనియెడల మాకు ఆత్మహత్యే శరణ్యం అని వారు తాసిల్దారుకు తెలియజేశారు.స్పందించిన తాసిల్దార్ గ్రామ రెవెన్యూ అధికారికి అప్పగించి రెండు రోజులు లోపల సమస్యను పరిష్కారం చేయాలని తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

**బంగారుపాలెం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక పిసిఆర్ పబ్లిక్ జూనియర్ కాలేజ్ నందు సీజనల్ వ్యాధులు మలేరియా. డెంగ్యూ. నియంత్రణ ర్యాలీ, అవగాహన సదస్సు కార్యక్రమం. జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ఆఫీసు నుండి సబ్ యూనిట్ అధికారి పీరు సాహెబ్. హాజరైనారు కాలేజీ లో విద్యార్థులకు సీజన్ వ్యాధులు. ఆహారపు అలవాట్లు వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య సూత్రాల గురించి తెలియజేశారు, ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చి వడబోసిన నీటిని త్రాగాలని ప్రిన్సిపాల్ వందన త్రిపాటి తెలిపారు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మురళి మాట్లాడుతూ జూలై మాసం డెంగ్యూ నియంత్రణ మాసం అని ప్రతి ఒక్కరూ దోమలు కుట్టకుండా, జన్మించకుండా పరిసరాలు పరిశుభ్రం ఉంచుకోవాలి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారిగా పీరు సాహెబ్ ఎంపీ హెచ్ ఓ ఆర్ రమేష్ బాబు మండల హెల్త్ సూపర్వైజర్ వైఎస్ హరికృష్ణ ,అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.






## మండలాభివృద్ధికి కలిసిమెలిసి ఐక్యమత్యంతో పనిచేయాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కలిసిమెలిసి ఐక్యమత్యంగా పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయాదవ్ అన్నారు. కార్వేటినగరం మండల పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ థామస్ పై దుష్ప్రచారం, నిర్వహిస్తున్నారని, తప్పుడు వార్తలు రాస్తున్నారని ఆగ్రహం చేశారు. మండలంలో ఏదైనా సమస్య ఉంటే నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా చర్చించి పరిష్కార దిశగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు కార్యనిర్వక కార్యదర్శి జనార్ధన్ రాజు, బీసీ సెల్ నాయకుడు రవి యాదవ్, మాజీ ఉపాధ్యక్షులు రవికుమార్ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా కానుకలు పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పైపాళ్యం పంచాయతీ, చిన్న బొగ్గు పల్లి ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు ప్రభుత్వం తరుపున విద్యా కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఈ విద్యా కానుకను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహణ కార్యదర్శి చెక్కునత్తం మణి, స్థానిక నాయకులు మునిరత్నం, గోవిందస్వామి, భరణి, మణి, దేవరాజ్, మునికృష్ణ, జనసేన బాలాజీ, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో శ్రీకాళహస్తి విద్యార్థుల సత్తా



**శ్రీకాళహస్తి రూరల్ న్యూస్:** హైదరాబాదులోని కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ షోబెలెడు షిడోకన్ కరాటే పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు. కరాటే మాస్టర్ సంపత్ కుమార్ నేతృత్వంలో కరాటే పోటీల్లో తలపడ్డ విద్యార్థులు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు,ప్రశంసా పత్రాలు పొందారు. కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల్లో పి.జస్వంత్ యాదవ్, పి నిఖిత, సి కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, జ్యోతిశ్వర్, అక్షయ, దీక్షిత, శ్రీశాంత్, మాధుర్యశ్రీ, చాతుర్యశ్రీలు ఉన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా శిక్ష సప్తాహ్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని డీఎంపురం పంచాయతీలో డీఎం. పురం ఉన్నత పాఠశాలలో సోమవారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు కేశవులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శించిన సైన్స్, సోషియల్, గణిత బోధనాభ్యాసన సమాగ్రి సృజనాత్మకతకు ముగ్ధులయ్యారు. సోమవారం గణిత స్తిరాంకం పై(జూ) అప్రాక్సిమేషన్ డే సందర్భంగా వినూత్న ప్రదర్శనలు చేసారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత కరణీయ సంఖ్యపై (జూ) చారిత్రక విశిష్టతను హెచ్.ఎం కేశవులు విద్యార్థులకు తెలియజేశారు. వృత్త పరిధికి,వ్యాసానికి గలనిష్పత్తిని పై(జూ) గణిత స్థిరాంకంగా 22/7 సుమారు విలువగా ఈ తేది, నెల నిష్పత్తి సరిపోలడం చేత ఈరోజు పై అప్రాక్సీమాషన్ డే జరుపుకుంటున్నట్లు గణిత ఉపాధ్యాయులు వెంకటరమణయ్య వివరించారు. విద్యార్థినులు తమ ఎకరూప దుస్తులలోని శాల్‌తో వృత్త, పై(జూ), సి /డీ ,22/7 ఆకారాలను అందంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, హరిత,చిన్నయ్య చెట్టి, డెల్లిబాబు, వెంకట రమణయ్య, రంజిత్ కుమార్, తిరుమల రాజు, ఆశ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూనవర్సిటీ పరీక్ష ఫలితాల్లో ఐఆర్‌ఎం కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనవర్సిటీ విడుదలచేసిన 3వ సెమిసటర్ పరీక్షా ఫలితాలలో ఐఆర్‌ఎం విద్యార్థులు ఘనవిజయం సాధంచినట్టు కళాశాల ఛైర్మన్ బి.యం. దయానిది తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.కాం లో కె.కావేరి 10 పాయింట్స్ కు గాను 9.55 పాయింట్స్, బీ.ఎస్సీ లో కె.త్రిష 9.41 పాయింట్స్, బిబిఎ లో హీనాకౌసర్ 8.63 పాయింట్స్ సాధంచి కళాశాల మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు. అలాగే ఎస్.మనీషా 9.29 పాయింట్స్,ఎస్. తొలసి 9.17 పాయింట్స్, ఇ. పవిత్ర 7.93 పాయింట్స్, ఆర్.రిషియా 7.45 పాయింట్స్,ఎస్. జీవిత 8.13 పాయింట్స్, ఎ.సుమియ తభసం 7.93 పాయింట్స్ మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులను మంచి మార్కులు సాధించే విధంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా తమ కళాశాల అధ్యాపకులు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల అభివృద్ధికి ఉన్నత భవిష్యత్తుకు కృషి చేయడం తమ కళాశాల ప్రత్యేకత అన్నారు. ఇంతటి ఘన ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల ఛైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## టీడీపీ నాయకులపై మోపిన తప్పుడు కేసులు తొలగించాలి

**– టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** టిడిపి కార్యకర్తలపై మోపిన తప్పుడు కేసులను విచారణ జరిపి పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలును కోరారు. సోమవారం స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చాంబర్ నందు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ జిల్లా ఎస్పీని కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం తెలుగుదేశం నాయకులు కార్యకర్తలపై 2019 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు మోపిన తప్పుడు కేసులపై సమగ్ర విచారణ జరిపించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలును కోరడం జరిగిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ తెలిపారు.



జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుకు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

## చంద్రగిరి అభివృద్ధి జరగలేదని సబబు కాదు

- **రూ.972 కోట్లతో నియోజకవర్గాన్ని చెవిరెడ్డి అభివృద్ధి చేశారు**
- **క్షమాపణలు చెప్పే కుటుంబం కాదు చెవిరెడ్డిది**
- **చెంచు మోహన్ యాదవ్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబం క్షమాపణలు చెప్పే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లో జరగదని టిడిపి నాయకులకు వైసిపి తుమ్మలగుంట డివిజన్ అధ్యక్షులు చెంచు మోహన్ యాదవ్ తేల్చి చెప్పారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రగిరి నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హాయంలో అభివృద్ధి జరగలేదని మాట్లాడడం సబబు కాదన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 972 కోట్ల రూపాయలతో 6 వేల రకాల పనులు చేసి అభివృద్ధి చేశారని, వాస్తవాలు తెలుసుకొని టీడీపీ నాయకులు మాట్లాడాలన్నారు. తాను 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగానని, కార్యకర్తను ఆదుకోవడంలో ఆ పార్టీ విఫలమైందన్నారు. మేము ప్రజల కోసం పనిచేశామని, ఎక్కడైనా సాధారణంగా కేసు నమోదు అయితే యాంటిసిపేటరీ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోరా అని ప్రశ్నించారు. ముందస్తు బెయిల్ దరఖాస్తు చేసుకుంటే తప్పు చేసినట్టేనా అని ప్రశ్నించారు. అత్యంత ప్రమాణాలు కలిగిన స్విమ్స్ పులివర్తి నానికి ఇచ్చిన రిపోర్టులను తప్పుపట్టడం దురదృష్టకరమన్నారు. 2014-19 మధ్యకాలంలో ఎమ్మెల్యేగా కొనసాగిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై అప్పటి టిడిపి ప్రభుత్వం 88 కేసులు పెట్టి నెలలపాటు జైల్లో ఉంచారన్నారు. పాకాలలో ఒకవేళ కవ్వింపు చర్యలే వైసిపి క్యాడర్ చేసి ఉంటే పోలీసు కేసు పెట్టాలి గాని, భౌతిక దాడులకు దిగడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని టిడిపి నాయకులకు సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు వరాలరెడ్డి, కార్తీక్, కుమార్, గంగిరెడ్డి పాల్గొన్నారు.



## ట్రయింఫ్ తిరుపతి ఎక్స్ పిరియన్స్ సెంటర్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రేణిగుంట రోడ్డు నూతనంగా నిర్మించిన ట్రయింఫ్ తిరుపతి ఎక్స్ పిరియన్స్ సెంటర్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రోబైకింగ్ సర్కిల్ హెడ్ గౌతమ్ మోదీ, రీజనల్ మేనేజర్(సర్వీస్) సౌత్-1 నిరష్టవారీ, ఏరియా సేల్స్ మేనేజర్ రాజీవ్ కన్నన్, ఏరియా సర్వీస్ మేనేజర్ ప్రభు, గ్రూప్ మేగౌరవనేజింగ్ డైరెక్టర్ వరుణ్వ్ పాల్గొని నూతన సరికొత్త షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ మోటార్ సైకిల పరిశ్రమకు ఒక ప్రతిష్టాత్మక దినంగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు. ఔత్సాహిక రైడర్లకు, బలమైన బైకింగ్ సంస్కృతిని, బలమైన కమ్యూనిటీని పెంపొందించడానికి ట్రయింఫ్ బ్రాండ్ ఒక సరసమైన ఎంపికగా మారునుందని తెలిపారు. కొత్త ట్రయింఫ్ యజమానులు తమ బైక్లను ఒరిజినల్ ట్రయింఫ్ ఎఉక్సనరీలతో తమకు కావాల్సిన రీతిలో మార్చుకోవచ్చన్నారు. స్టీరింగ్, సౌకర్యం నుంచి సామాను, భద్రత వరకు బైక్ను విస్తృత శ్రేణి రైడర్‌ల అవసరాలకు అనుగుణంగా ఎక్ససరైజ్ చేయవచ్చని తెలిపారు. కొత్త కస్టమర్లు 16.000 కిలోమీటర్లు సర్వీస్ విరామాలతో రెండేళ్ల పరిమిత మైలేజ్ వారంటీతో పాటు మరో మూడేళ్ల పొడిగించిన వారంటీని సైతం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రయింఫ్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ప్రతినిధులు, సిబ్బంది. కస్టమర్లు పాల్గొన్నారు.



## అవసరం మేరకు క్లాప్ మిత్ర లను నియమించండి

### - ఎంపీడీఓను కోరిన గుత్తి త్యాగరాజు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం మండలం, ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు ఇందిరానగర్ పంచాయతీ, అన్ని పంచాయతీలలో క్లాప్ మిత్ర(పారిశుధ్య కార్మికులు) నియామకం చేపట్టాలని ఎంపీడీఓ ప్రసాద్‌కు కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో గుత్తి త్యాగరాజు వినతిపత్రం సమర్పించారు. పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉన్నదిని భావిస్తున్నానని, ఇందుకోసం మండలం లోని అన్ని పంచాయతీలలో క్లాప్ మిత్రలను అవసరనిమిత్తం భర్తీ చేయాలని ఎంపీడీఓ ప్రసాద్‌కు విన్నవించిన్నట్టు తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, పెండింగ్‌లో ఉన్న క్లాప్ మిత్రల నియామకం చేపట్టాలని, కొన్ని చోట్ల పారిశుధ్య కార్మికులు లేరని, వాహనాలు తుప్పు పట్టాయని, దీనిపై వెంటనే చర్యలు చెపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నట్టు గుత్తి త్యాగరాజు తెలిపారు. వారికి సకాలంలో జీతాలు అందించేందుకు కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ ప్రసాద్‌ను కోరారు. ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే తగు చర్యలు తీసుకుంటానని ఎంపీడీఓ ప్రసాద్ తెలిపారు.



# సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

## ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి నేరుగా స్వీకరించిన ఫిర్యాదులను వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపి సకాలంలో విచారించి వాటి పరిష్కారానికి అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం మీకోసం – ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బారాయుడు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుంచి 101 ఫిర్యాదులు అందయని, వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని ప్రజలు వారి పరిధిలోని పోలీస్ స్టేషన్లలో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఆ ఫిర్యాదు లను మీకోసం – ప్రజా సమస్య పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణిస్తామని జిల్లా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావు అదనపు ఎస్పీ పరిపాలన, బిహెచ్ విమల కుమారి అదనపు ఎస్పీ క్రైం, వెంకటాద్రి డిఎస్పీ ఎస్బి పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

## చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిఫుల్లా, దిశా డీఎస్పీ సుధాకర్ రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు.



# నాగార్జున యాదవ్‌ను విచారించిన పోలీసులు

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ ను కుప్పం పోలీసులు అదుపులో తీసుకొని విచారణ చేపట్టారు. గతంలో నాగార్జున యాదవ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును చంపేస్తా మంటూ ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. దీనిపై తెలుగు దేశం పార్టీ నాయకులు వరుణ్ కుప్పం పోలీసులకు నాగార్జున యాదవ్ పై పిర్యాదు చేసారు. ఈ నేపథ్యంలో కుప్పం పోలీసులు కేసునమోదు చేశారు. కాగ ఈ కేసుకు సంబంధించి పురోగతిపై కుప్పం పోలీసులను హై కోర్టు ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి బెంగళూరు నుంచి నాగార్జున యాదవ్ కారులో వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న కుప్పం పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని కుప్పం పోలీసు స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టారు. ఈ నెల 25 వరకు నాగార్జున యాదవ్ ను అరెస్టు చేయరాదని హై కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో నాగార్జున యాదవ్ కు కుప్పం పోలీసులు 41 ఏ నోటీసులు అందించి న్యాయ వాదుల సమక్షంలో అతని బందువులకు అప్పగించారు.



# సకాలంలో ప్రజా వినతుల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారం

## కమిషనర్ డా. జె.అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** "ప్రజా వినతుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ డా. జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో "ప్రజా వినతుల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అందిన అర్జీలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. అర్జీలపై సత్వరం పరిశీలన పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో అందిన వినతులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన అర్జీలకు సంబంధించి నివేదికలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా.అనిల్ కుమార్ నాయక్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వైభవంగా ప్రసన్న వేంకటేశ్వరుడి పుష్పయాగం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి పుష్పయాగం సోమవారం వైభవంగా జరిగింది. ఆలయంలో జూన్ 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం విదితమే. నిత్యకైంకర్యాల్లో గానీ, బ్రహ్మోత్సవాల్లో గానీ, అర్చక పరిచారకుల వల్ల, అధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటిని నివత్తి చేసుకునేందుకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారికి స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. ముందుగా పుష్పయాగం కోసం వినియోగించే పుష్పాలను ఆలయంలో మూలమూర్తి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆలయ ప్రదక్షిణగా వెళ్లి మాడ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై సర్వభూపాల వాహనంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారిని కొలువుతీర్చారు. మధ్యాహ్నం 2.40 నుండి సాయంత్రం 5 గంటల వరకు అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ పుష్పయాగం వైభవంగా జరిగింది. తులసి, చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, రోజా, కలువలు వంటి 18 రకాల పుష్పాలు, ఆరు రకాల పత్రాలతో పుష్పయాగం నిర్వహించారు. ఆద్యంతం శోభాయమానంగా సాగిన ఈ పుష్పయాగ మహోత్సవాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఆ తరువాత వీధి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణభట్టార్ సూర్యకుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఇతర ఆధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## డిగ్రీ మూడోవ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**కుప్పం, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ మూడోవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంత నాగరాజ్ తెలిపారు. బి.కమ్ (సీ.ఎ) నందు సుహర్షిత 10 పాయింట్లు కు గాను 9.54 పాయింట్లు, అర్షియా -9.37 పాయింట్స్, బీ.ఎస్సీ (ఎంపీసీఎస్) నందు భవాని -9.49 పాయింట్స్, ఎం. అర్చన 9.15 పాయింట్స్, బీఎస్సీ (ఎంఎస్ సి ఎస్) భువనేశ్వరి 9.44 పాయింట్స్, గుణవతి 8.77 పాయింట్స్, బీఎస్ సి( బి జెడ్ సీ) నందు కె. ప్రవళిక 8.89 పాయింట్స్, కె. విద్యా లక్ష్మీ 8.57 పాయింట్స్, బి బి ఎ నందు గంగోత్రి 8.70 పాయింట్స్, ఏ. ఆర్. కిరణ శ్రీ 8.17 పాయింట్స్ మార్కులతో కళాశాలలో మొదటి స్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు.అదే విధంగా అడ్వాన్స్ డే అకౌంట్ నందు ముగ్గురు విద్యార్థులు 10 కి 10 పాయింట్లు, పిజిక్స్ నందు ఇద్దరు విద్యార్థులు 10 కి 10 పాయింట్స్, మ్యాథ్స్ నందు ముగ్గురు విద్యార్థులు 10 కి 10 పాయింట్స్ సాదించినట్లు తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల చైర్ పర్సన్, శాంత నాగరాజ్, వైస్ చైర్మన్ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డి.సుధారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలమహానాడు కార్యక్రమం జయప్రదం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** తిరుపతి యూత్ హాస్టల్‌లో మాలమహానాడు ఆద్వర్యం లో సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్మాణం చేయడం, యస్సి, యస్టి అత్యాచార నిరోదక చట్టం 1989 చట్టం అమలులో 41 సి.ఆర్.పి.సి అమలు చేయడం వలన దోషులు స్టేషన్ బెయిల్ తెచ్చుకుని, యథేచ్చగా తిరిగి దాడులు చేస్తున్నారని,జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 పథకాలను తిరిగి పునఃప్రారంబించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు భవిష్యత్తు కార్యచరణ ప్రణాళికలు,సబ్ ప్లాన్ నిధులు మాలలకు అందేలాగ కార్యచరణ ప్రణాళికను రూపొందించడం కోసం రాయలసీమ జిల్లాల పరిధిలో ముఖ్యనాయకుల సమావేశం తిరుపతి పట్టణం యూత్ హాస్టల్ నందు సోమవారం జరిగిన కార్యక్రమంలో వివిధ అంశాల పై చర్చించడమైనది. ఈ కార్యక్రమం లో మాలమహానాడు మల్లెల మోహన్, కూరపర్తి ఈశ్వర్, యల్లకుంట్ల సురేష్,రెడ్డి ప్రసాద్,శ్రీనివాసులు, శేఖర్, చిప్పిలివారి పల్లి సురేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినాధుని శోభాయాత్ర



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పట్టణం లోని అగ్రహారపేటలో వెలిసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలలో భాగంగా సాయి నాధుని శోభాయాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నాయుడుపేట పురవీధులలో శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. పురవీధులకు ఇరువైపులా అశేష జనవాహిని సాయినాధుని శోభాయాత్రను దర్శించుకుని తమ భక్తిశ్రద్ధలను ప్రదర్శించారు. అధిక సంఖ్యలో భక్తులు గురు పూర్ణిమ ఉత్సవంలో పాల్గొని శ్రీ సాయినాధుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి ప్రభాకర్ నాయుడు, కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ కుమార్,కోశాధికారి పూనాటి తిరుమల నాయుడు, కమిటీ సభ్యులు ఎం.ముత్యాల రెడ్డి,టి.జయచంద్రారెడ్డి, ఇ. సిద్ధార్థ,ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళ్యాణ్ అభయ్ ట్రస్ట్ ద్వారా పుస్తకాల పంపిణీ



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కీరమంద, వేపనపల్లి, కోదలమడుగు, సామచేనుమిట్ట తదితర గ్రామాలలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈశ్వర్ కళ్యాణ్ అభయ్ ట్రస్ట్ వారి పుస్తక సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ వ్యాపారవేత్తలైన ఈశ్వర్ నాయుడు మరియు కళ్యాణ్ లు విద్యార్థుల భవిష్యత్తును గుర్తుంచుకొని పుస్తకాల పంపిణీ చేయడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కొండేటి శివ, మాజీ సర్పంచ్ కుమార్ రాజా, రఘు, కృష్ణమూర్తి, విల్వనాదం,మాధవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి అభివృద్ధి నాని లక్ష్యం : ఈశ్వర్‌రెడ్డి

**- చెవిరెడ్డి నిరాధార ఆరోపణలతో**
**వైసీపీ క్యాడర్‌ను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఆపాలి**
**- హత్యాప్రయత్నం తప్పని ఒప్పుకోండి**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీపై జరిగిన హత్య ప్రయత్నాన్ని ఒప్పుకోవాలని టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి చెవిరెడ్డి కుటుంబానికి సూచించారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని లక్ష్యం అని, అభివృద్ధికి సహకరించాల్సింది పోయి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిరాధార ఆరోపణలు చేస్తూ వైసీపీ క్యాడర్ ను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానిపై హత్యా ప్రయత్నాన్ని ఒప్పుకుంటే తామే నాని ద్వారా కేసు వెనక్కు తీసుకునే ప్రయత్నం చేస్తామన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై 307 కేసు నమోదు కావడంపై చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నార న్నారు. తమ క్యాడర్ శాంతియుతంగా వ్యవహరిస్తున్న కూడా రెచ్చగొట్టే ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాకముందే అధికారకాంక్షతో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎలా నిందారోపణలు చేయడం సరికాదన్నారు. ప్రజలు ఓటు ద్వారా ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పులివర్తి నానిపై జరిగిన హత్యాయత్నానికి సంబంధించిన వీడియోలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ వీక్షించారన్నారు. తప్పు చేయకుంటే ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఇకనైనా రెచ్చగొట్టే పనులు మానుకోవాలన్నారు. గతంలో ఆయన తనకు అనుకూలంగా ఉండే అధికారులను నియమించుకొని పాలన కొనసాగించి, తిరిగి అదే అధికారులపై బెదిరింపులకు దిగడం ఏంటని ప్రశ్నించారు. రాజకీయాలలో గెలుపు ఓటములు సహజం అని, ఓటమిని ఇకనైనా జీర్ణించుకుని ప్రజల పక్షాన నిలబడాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిడిపి తిరుపతి రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి గోపీనాథ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులు, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ టిడిపి అధ్యక్షులు ఈశ్వరయ్య, మీడియా కోఆర్డినేటర్ పెరుగు భాస్కర్ రెడ్డి, పార్లమెంటు యువత నాయకుడు సుధాకర్, రామంజేరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పిల్లారి ఫౌండేషన్ అమరావతి సేవలు అమోఘం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని పిల్లారి ఫౌండేషన్ పిల్లారి దుర్గాప్రసాద్ కుమార్తె పిల్లారి అమరావతి సేవలు చెప్పుకోదగినవి అని పలువురు ప్రముఖులు పిల్లారి అమరావతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి. సత్యవేడు నియోజకవర్గం పరిధిలో శ్రీకాళహస్తి పిల్లారి ఫౌండేషన్ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం రాష్ట్రపతి చేతులా మీద పిల్లారి దుర్గాప్రసాద్ కి జోతిరావు పూలె అవార్డు. అదేవిధంగా అనేక జాతీయ నాయకులు. రాష్ట్ర నాయకులు అవార్డులు ఇవ్వడం జరిగింది. రెండు నియోజక వర్గాలలో అనేక గ్రామాలలో సంక్షేమ కార్యక్రమాలు పిల్లలకు పుస్తకా లు. నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాలు ద్వారా అనేక స్కూలుకు డెవల ప్మెంట్‌కు కృషి చేసింది. ఈ సందర్భంగా పిల్లారి ఫౌండేషన్ వ్యవస్థం కులు. పిల్లారి దుర్గ ప్రసాద్ 2021 వ సంవత్సరాంలో కరోనా వైరస్ వలన చనిపోవడం చాలా బాధాకరం. అయినప్పటికీ ఈ పిల్లారి ఫౌం డేషన్ కార్యక్రమాలు పి ల్లారి దుర్గాప్రసాద్ కుమార్తె పిల్లారి అమరావతి అప్పటి నుండి ఇప్పటి వరకు అనేక సంక్షేమ. మోటివేషన్ కార్యక్ర మాలు జరిపిస్తూ ఉన్నారు. సేవ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి లో గర్ల్స్ హై స్కూల్ కి 120000 రూపాయలతో మెయిన్ గేట్ ను విరాళంగా తయారుచేసి ఇవ్వడం జరిగింది. కే వి బి పురం పురం మం డలం కేవిబి పురం జడ్పీ హై స్కూల్ కి 30000 పెట్టి స్కూల్ కి కావల సిన మైక్ సెట్ ను విరాళంగా ఇవ్వడం జరిగింది. శ్రీకాళహస్తి ఎస్ ఎస్ బి మునిసిపల్ హై స్కూల్ కి 500000 లక్షలతో స్కూల్ పిల్లలకి కావలసిన స్టేజి నిర్మించడం ప్రారంభించారు. ఆగస్ట్ నెలలో ఓపెనింగ్ చేయడం జరుగుతుంది. ఇంకా చాలా కార్యక్రమాలు మా ఫౌండేషన్ ద్వారా చేయాలని సంకల్పించాము. దేవుడు మా పైన దయ చూపిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు చేసి శ్రీకాళహస్తి. సత్యవేడు నియోజకవ ర్గంలలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని పిల్లారి ఫౌండేషన్ నిర్వాహకులు పి ల్లారి అమరావతి ఒక ప్రకటనలో తెలిపారు.






## విద్యా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట



**కుప్పం,మేజర్ న్యూస్:** పేద విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించే లక్ష్యంతో ప్రభుత్వ విద్యకు సీఎం నారాచంద్ర బాబు నాయుడు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం అన్నారు.విద్యతోనే ఆర్థిక అసమానతలను అధిగమించవచ్చని... పేర్కొన్నారు. కుప్పం మండలం దాసేగానూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం టిడిపి నేతలు చంద్రన్న విద్యా కానుక అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో విద్య బోధన చేయడం జరుగుతుందని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని జీవితంలో ముందుకు సాగాలని టిడిపి కుప్పం ఇంచార్జ్ మునిరత్నం సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం, అశోక్, శేషగిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు వార్త రాసిన విలేకరిపై కేసు నమోదు చేయాలి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** తప్పుడు వార్త రాసిన విలేఖరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని కార్వేటినగరం పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వి ఎస్ థామస్ వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేస్తున్న బాబు యాదవ్‌పై తప్పుడు వార్త రాసిన విలేకరిపై చర్యలు తీసుకోవాలన్నారు. శాసన సభ్యుల ద్వారా ఎటువంటి సిఫార్సు లేక కూడా ఏ అధికారికి ఇవ్వమని సిఫార్సు చేయలేదని తెలిపారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కిషన్ చంద్, హేమంత్ రెడ్డి, ఢిల్లీ బాబు, జ్యోతి యాదవ్ బాబు సఖి తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న అభినయ నాటకోత్సవాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అభినయ ఆర్ట్స్ జాతీయ నాటక, నృత్య పోటీలలో భాగంగా మూడ రోజు సోమవారం మహతి కళాక్షేత్రంలో ప్రదర్శించిన పౌరాణిక, సాంఘిక నాటికలు, శాస్త్రీయ, జానపద బృంద నృత్య పోటీలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన శాస్త్రీయ, జానపద నృత్య పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 200 మంద కళాకారులు పాల్గొని తమదైన శైలిలలో నృత్యాభినయం చేసి అలరింపజేశారు. ఆనంతరం మధ్యాహ్నాలు ఖమ్మంకు చెందిన శ్రీవాసవి కళాపరిసత్ వారు ప్రదర్శించిన శ్రీమతి కల్యాణం పౌరాణిక పద్య నాటిక ఆధ్యాత్మికత భావాలను రేకెత్తించింది. నాటకం ఆద్యాంత భక్తి సరభరితంగా సాగుతూ ప్రేక్షకుల హృదయాలను రంజింపజేసింది. తర్వాత విజయవాడ అభ్యుదయ ఆర్ట్స్ వారు ప్రదర్శించిన నాలోన నీవే సాంఘిక నాటిక కుటుంబ వ్యవస్థలో నేటి సమాజంలో జరుగుతున్న సంఘటనలను ఆవిష్కరించి ఆలోచనలను రేకెత్తించారు. సమాజంలో నేడు జరుగుతున్న కొత్తగా పెండ్లి చేసుకొని అత్తమాలను, పెంచిన తల్లిదండ్రులను విస్మరించి వేరే కాపురాలు పెట్టడం, తద్వారా తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు పంపేటువంటి దుశ్చర్యలను ఎత్తిచూపారు. అంతేకాక వృద్ధులు మానసికంగా ఆత్మహత్యలకు పాల్పడేటువంటి చర్యలను కళాకారులు ప్రదర్శించి సభికుల్లో మేల్కొలుపు కలిగించారు. అనంతరం కళాకారులను ఘనంగా సత్కరించారు.





# చంద్రగిరి ప్రజలు ఎంతో విజ్ఞులు

**- చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి రామచంద్రపురం టిడిపి నేతల హితవు**



**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఎంతో విజ్ఞులని నీ మాయాజాలం, మభ్యపెట్టే మాటలు ఇక కట్టి పెట్టి ప్రజలకు క్షమాపణలు చెబితే బాగుంటుందని రామచంద్రాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంగోలు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా నిలబడిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి హితవు పలికారు. ఎమ్మెల్యే పులివర్తి నాని పైన పోలింగ్ మరుసటి రోజు చేసిన హత్యా ప్రయత్నం కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతున్న సమయంలో గత మూడు రోజులుగా తన కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అరెస్టు అవనున్నాడని తెలుసుకొని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల దృష్టిని మరల్చటానికి వరుస ప్రెస్ మీట్ లు పెట్టి విషం కక్కుతున్న నేపథ్యంలో సోమవారం రామచంద్రా పురం మండల మీడియా కేంద్రంలో టిడిపి నాయకులు సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చంద్రగిరి అభివృద్ధిని గాలికి వదిలి సొంత ఎదుగుదలకు చెవిరెడ్డి పూనుకున్న విషయం నియోజకవర్గంలో అందరికీ తెలిసిందే అన్నారు.వైసిపిలో ఇంక ఎవరూ సమర్ధవంతమైన నాయకులు లేనట్టుగా మీరే నాలుగు పదవులను ఉంది, సొంత ఆస్తులు పెంచుకున్నారు తప్ప నియోజకవర్గంకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. మాజీ వైస్ ఎంపీపీ కొట్టే నరసింహారెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు సి రామాపురం వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించాలని నానా యాగీ చేసిన చెవిరెడ్డి అనబడే నీవు,గెలిచిన అనంతరం ఆ మాటనే మరిచిన నక్కజిత్తుల మేధావి ఎవరో బహిరంగంగా చెప్పగలగే దమ్ముందా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు యువకుల పైన అక్రమ కేసులు పెట్టించి కోర్టు నుంచి చుట్టూ తిప్పిన పాపమే మిమ్మలన్ని ఓడించిందన్నారు. సి కాలే పల్లి సర్పంచ్ వినీల చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యే గా గెలిచిన నీవు ఈ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెబితే బాగుంటుందన్నారు. టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మాట్లాడుతూ నిన్ను ఒంగోలులో ,నీ కుమారుడిని చంద్రగిరిలో ఓడించి మీకు బుద్ధి చెప్పారని గుర్తుపెట్టుకుని ఇకనైనా చంద్రగిరి అభివృద్ధికి అడ్డు తగలకుండా ఉంటే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సి రామాపురం రామిరెడ్డి, లెక్కల సురేంద్ర,కమలాకర్ రెడ్డి,నడవలూరు వేదాంత రెడ్డి, తదితరులు పాల్గన్నరు.

# సీఎం చంద్రబాబును కలిసిన సుగుణమ్మ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తెలుగు దేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కలిశారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ విరామ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి తిరుపతిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వివరించారు.



**తిరుపతిలో మరిన్ని అన్న కాంటీన్లు ఏర్పాటు చేయండి**

ఐదు రూపాయలకే పేదల కడుపు నింపే అన్నా క్యాంటీన్లను తిరుపతిలో మరిన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ కోరారు ఈ మేరకు సోమవారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. త్వరలో ప్రారంభించబోయే టిడిపి సభ్యత్వంపై చర్చించారు.

# ఆచార్య కె.సురేంద్ర బాబు కు సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో చదువుకుని ఇటీవల వివిధ విశ్వవిద్యాలయాల్లో పాలకులుగా నియమితులైన ఆచార్యులను యస్వీయూ లైబ్రేరియన్ ఆచార్య కె. సురేంద్ర బాబు ను సోమవారం లైబ్రరీ సెమినార్ హాల్లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎస్ వి యు ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు, విక్రమ సింహపురి ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య విజయ భాస్కర్ రావు, ద్రావిడ విశ్వవిద్యాలయ ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య దొరస్వామి, యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు యస్వీయూలోని లైబ్రరీతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



# ప్రజలకు అవసరమైన సదుపాలను కల్పించండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్థానిక ఒకటో డివిజన్లోని సబ్ రిజిస్టర్ కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాలను కల్పించి అభివృద్ధి చేపట్టాలని తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు కోరారు. ఈ మేరకు సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రజా పరిష్కార వేదిక లో కార్పొరేషన్ అదనపు కమిషనర్ ను కలసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ కాలనీలో పారిశుద్ధ్యం, మంచినీటి సౌకర్యం, సిమెంట్ రోడ్డు లాంటి అభివృద్ధి పనులు చేసి కాలనీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.స్థానిక పార్కులో పారిశుధ్యం అస్తవస్తంగా ఉందని, తద్వారా ఆకతాయిలకు నిలయంగా మారిందన్నారు. నిర్మాణస్యంగా ఉన్న ప్రాంతంలో గంజాయి తుఫార్టు మత్తు పదార్థాలు సేవిస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియజేశారు. అలాంటి వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పార్కులో సిమెంట్ రోడ్డు వేసి పాదచారులకు, వాకింగ్ కు అనుకూలంగా ఉంటుందని వివరించారు. పై సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అదనపు కమిషనర్ వెంటనే అధికారులను పంపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.



# న్యాయవ్యవస్థలో విశిష్ట వ్యక్తి జస్టిస్ వైవీ చంద్రచూడ్ : యస్వీయూ విసి, రిజిస్ట్రార్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భారత న్యాయవ్యవస్థలో 16వ ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన జస్టిస్ వైవీ చంద్రచూడ్ విశిష్టమైన వ్యక్తి అని వేంకటేశ్వర యూనివర్సిటీ ఇన్ చార్జి వీసీ ప్రొఫెసర్ అప్పారావు అభిప్రాయపడ్డారు. జస్టిస్ వైవీ చంద్రచూడ్ గొప్ప న్యాయ నిపుణులని కొనియాడారు. జస్టిస్ చంద్ర చూడ్ కృషి ఈ తరం న్యాయ వాదులు, న్యాయమూర్తులు, న్యాయ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఐదు సంవత్సరాల లా విభాగం ఆధ్వర్యంలో జస్టిస్ వైవీ చంద్రచూడ్ స్మారక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, విశిష్ట అతిథిగా యస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు హాజరై మాజీ ప్రధాన న్యాయమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సుదీర్ఘకాలం కొనసాగి జస్టిస్ వైవీ చంద్రచూడ్ రికార్డు సృష్టించారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వైవీ చంద్ర చూడ్ ఇచ్చిన తీర్పులు న్యాయవ్యవస్థ గౌరవాన్ని ఉన్నతీకరించాయని చెప్పారు. అనేక సామాజిక సమస్యలకు న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కారాలను సూచించారని తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమానికి జస్టిస్ వైవీ చంద్రచూడ్ తీర్పులు దోహదం చేశాయన్నారు. అపార న్యాయ పరిజ్ఞానంతో పాటు తన తీర్పులకు కరుణ, నైతికతను జోడించిన గొప్ప న్యాయనిపుణుడు జస్టిస్ వైవీ చంద్రచూడ్ అని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ మనదేశ న్యాయవ్యవస్థపై జస్టిస్ వైవీ చంద్రచూడ్ ఇచ్చిన తీర్పులు గాఢమైన ప్రభావాన్ని చూపుతున్నాయని తెలిపారు. న్యాయ రంగంలో జస్టిస్ వైవీ చంద్రచూడ్ స్థాపించిన విలువలను కొనసాగించడమే ఈ తరం న్యాయ నిపుణుల కర్తవమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం, ఐదు సంవత్సరాల లా కోర్సు హానరరీ డీన్ ఆచార్య వీఆర్సీ కృష్ణయ్య, యూనివర్సిటీ పరిధిలోని లా కాలేజీల అధ్యాపకులు, అకడమిక్ కన్సల్టెంట్లు ,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రస్తుత భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్రచూడ్ ఆన్లైన్లో వీక్షించారు.




# మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఇంటర్ చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ ఆఫీసులో ఆ సంఘం ముఖ్య నేతలతో సమా వేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ 2012లో అప్పటి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటు చేస్తే, గత ప్రభుత్వం రద్దు చేయడం వలన 10 లక్షల మంది విద్యార్థులు పేద బడుగు బలహీన వర్గాల వారు ఇబ్బంది పడ్డారన్నారు. ఈ సంవత్సరం మధ్యాహ్న భోజన పథకం లేకపోవడం వలన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పడిపోయిందని, ముఖ్యంగా అమ్మాయిలు డ్రాపోర్ట్స్ గా మిగిలిపోయారన్నారు. తక్షణమే యువగలం పాదయాత్రలో నారా లోకేష్ మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి కొనసాగిస్తామని చెప్పి న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వ విద్యారంగం నాశనం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, ఉదయ్ కుమార్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, ప్రవీణ్, సభ్యులు వినయ్, ఓం రాజ్, సూర్య, నాయకులు పాల్గొన్నారు.

# అవగాహనతో క్యాన్సర్ నివారణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మహిళలు క్యాన్సర్ పట్ల అవగాహన పెంచుకొని తద్వారా క్యాన్సర్ నివారణకు తోడ్పడాలని టాటా ట్రస్ట్ అధికారి హేమంత్ పిలుపునిచ్చారు. రాస్ సేవా సమితి, టాటా ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో వినాయక నగర్ లోని రాస్ క్లస్టర్ కార్యాలయంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అనేకమంది మహిళలు అవగాహన లేకుండా క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధి పట్ల శబ్ద వహించి పొగాకు గుట్కా మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మహిళలలో గర్భసంచి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, ఎక్కువగా ఉన్నవారు పరీక్షలు చేసుకొని తొలి దశలో క్యాన్సర్ ను జయించాలని కోరారు. క్యాన్సర్ పై అవగాహన పెంచుకొని ప్రతి ఒక్కరూ పరీక్షలు చేసుకుని జీవన ప్రమాణాన్ని పెంచుకొని వారి కుటుంబాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరంలో 110 మంది మహిళలు ఉచితంగా రక్త పోటు మధుమోహం, రెండుల్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది పద్మాయతి, నాగేశ్వర్ రావు, రామాంజులు, సిబ్బంది వెంకయ్య బాబు, హేమంత్ కుమార్ రెడ్డి, అమందతి, మురేంద్ర పాల్గొన్నారు.

